

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,21 జనవరి 2026

8 పేజీలు




# గాలి వీచే దిశలో.. 'మృత్యు'ఘోష!

## కాకినాడ..ఒక 'గ్యాస్ చాంబర్'!

- సముద్రపు గాలులతో సామాన్యుడి ఇంట్లోకి విష వాయువులు..!
- నిబంధనల ఖూనీపై అధికారుల మౌనం!
- కోరమాండల్ విషానికి..మన ఊపిరికి రక్షణేది
- యాసిడ్ సెగలతో నగరం విలవిల.. 'సూర్య' ఇన్వెస్టిగేటివ్ రిపోర్ట్!




స్మార్ట్ సిటీ ముంగిట ఇప్పుడు అభివృద్ధి ముసుగులో ఒక నిశ్శబ్ద మృత్యువు పొంచి ఉంది. ఎరువుల తయారీలో దేశంలోనే అగ్రగామిగా చెప్పుకునే మురుగప్ప గ్రూపు 'కోరమాండల్' సంస్థ, తన లాభాల వేటలో సామాన్య కాకినాడ పౌరుడి ఊపిరిని పణంగా పెడుతోంది. వేల కోట్ల పెట్టుబడి, లక్షల టన్నుల ఉత్పత్తి అనే ఆకర్షణీయ మైన అంకెల వెనుక.. పచ్చని చెట్ల గ్రీన్ బెల్ట్‌ను ఖూనీ చేస్తూ, నిబంధనలను తుంగలో తొక్కి ఆమ్ల ప్లాంట్లను నిర్మిస్తోంది. గాలిని పర్యవేక్షించాల్సిన డిజిటల్ మీటర్లు యాజమాన్యం గుప్పిట్లో బందీ అయ్యాయా అన్నట్లుగా రీడింగ్స్‌లో మాయాజాలం జరుగుతోందని స్పష్టంగా చెబుతున్నారు. కంటికి కనిపించని ఈ విషవాయువుల ముప్పుపై అటు అధికారులు మౌనం మరియు వారి అలసత్వం చూస్తుంటే.. కాకినాడ ప్రజల ఆరోగ్యానికి గ్యారెంటీ ఇచ్చే నాథుడే కరువయ్యాడని సామాన్యులు భయపడే పరిస్థితిలో ఉంది. లాభాల వేటలో కార్పొరేట్ సంస్థ సాగిస్తున్న ఈ 'డిజిటల్ జూదం'పై లోగుట్టును విప్పుతూ ప్రజా ప్రయోజనార్థం ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మకతనం...

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :




# కాకినాడను 'హరిత నగరంగా' మార్చడమే లక్ష్యం

**ఇన్చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ పిలుపు - యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల భాగస్వామ్యం**

**- పాఠశాలలు, కళాశాలల్లో రెడ్ క్రాస్ విభాగాల ఏర్పాటు - ప్రథమ చికిత్స, బ్లడ్ గ్రూపింగ్‌పై ప్రత్యేక శిక్షణ**



**కాకినాడ,మేజర్‌న్యూస్:**కాకినాడనగరాన్ని పచ్చదనం తో కళకళలాడే 'హరిత నగరంగా' తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ అపూర్వభరత్ పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్ట రేట్‌లో జరిగిన జిల్లా జూనియర్,యూత్ రెడ్ క్రాస్ విభాగాల కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు:

**కీలక నిర్ణయాలు మరియు ముఖ్యాంశాలు:**

**– పర్యావరణపరిరక్షణ:**నగరంలో మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని, ఇందులో యూత్ రెడ్ క్రాస్ ద్వారా విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**– పఠనాశక్తి –ఉన్నత ఆశయాలు:** యువతలో పఠనా శక్తిని పెంపొందించడం ద్వారా వారికి జ్ఞానాన్ని, మంచి ఆలోచనలను అందించవచ్చని, తద్వారా వారు జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహిస్తారని ఆకాంక్షించారు.

**రెడ్‌క్రాస్‌విభాగాలవిస్తరణ:**జిల్లాలోనిఅన్నిపాఠ శాలలు, కళాశాలల్లో జూనియర్/యూత్ రెడ్‌క్రాస్ విభాగాలను తప్పనిసరిగాప్రారంభించాలని నిర్ణయించారు.

**ఆరోగ్యం&అవగాహన:** విద్యార్థులకు ప్రథమ చికిత్స,బ్లడ్ గ్రూపింగ్, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు.

**ఉపాధ్యాయులకు శిక్షణ:** రెడ్‌క్రాస్‌చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు

- తరువాయి 2లో..

## అన్నవరం కొండపై

# బ్రహ్మాకుమారీల సభలకు బ్రేక్

**– 'చలో అన్నవరం' హెచ్చరికతో దిగివచ్చిన యంత్రాంగం!**

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరిపై ఈ నెల 20 నుండి 24 వరకు నిర్వహించ తలపెట్టిన బ్రహ్మకుమారీ ఈశ్వరీయసమాజ సభలను దేవస్థానం అధికారులు రద్దుచేశారు.హిందూ ఆచార వ్యవహా రాలకు విరుద్ధంగా వ్యవహరించే వారికి పవిత్రమైన కొండపై అనుమతులు ఇవ్వడాన్ని నిరసిస్తూ విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర విభాగం ఇచ్చిన పిలుపుతో యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది.

**ఆగమ శాస్త్ర ఉల్లంఘనపై విమర్శలు**

ఆగమ శాస్త్రనియమాలతో,నిత్యం వేదపారాయణలతో విరాజిల్లేసత్యదేవునిసన్నిధిలో,హిందూ సంప్రదాయా లతో ఏమాత్రం సంబంధం లేని అవైదిక కార్యక్రమాల కు చోటివ్వడంభక్తుల మనోభావాలను దెబ్బతీయడ మేనని విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వ వెంకటేశ్వర్రావు, ఉపాధ్యక్షుడు సూర్య అకొండి, కార్యదర్శి మణికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఫిర్యాదులోని ముఖ్యాంశాలు:**

**–నిధుల దుర్వినియోగం:** భక్తులు సమర్పించిన దేవదాయ నిధులను, ఉచిత స్థలాలను, సగం అద్దెతో



వసతి గృహాలను అన్యమత ప్రచారం చేసే వారికి కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

**–నిబంధనల ఉల్లంఘున:** దేవదాయ శాఖ నిబంధనల ప్రకారం ఆలయప్రాంగణంలో అన్యమత ప్రస్తావనలు ఉండకూడదని, కానీ బ్రహ్మకుమారీలకు చెందిన పుస్తకాల్లో ఇతర మతాల ఫోటోలు, ప్రస్తావనలు ఉన్నాయని వారు సాక్ష్యాధారాలతో ఈఓ దృష్టికి తీసుకెళ్లారు.

**– భవిష్యత్ చర్యలు:** ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

- తరువాయి 2లో..

# గాలి వీచే దిశలో.. 'మృత్యు' ఘోష!

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కోరమాండల్ ముప్పు మురిపాల కాకినాడపై ఏ విధంగా పడుతుందో కళ్ళకు కట్టినట్టు జాతీయ తెలుగు దినపత్రిక సూర్యలో వచ్చిన కథనంపై ప్రజల్లో ఒక అపూర్వమైన స్పందన వచ్చింది. ఇప్పుడు అసలు ఈ కంపెనీ వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తోంది? పర్యావరణ చట్టాల కళ్ళు ఎలా కప్పుతోంది? అనే లోతైన అంశాలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి.

**'కోరమాండల్' కాలుష్యం.. గాలి దిశే మన మరణ శాసనం!**

కాకినాడ సముద్ర తీర ప్రాంతం కావడంతో గాలి దిశ నిరంతరం మారుతుంటుంది. సముద్రపు గాలులు నగరం వైపు వీచిన ప్రతిసారీ, కోరమాండల్ ప్లాంట్ నుంచి వెలువడే విషవాయువులు నేరుగా గ్యాస్ చాంబర్ లాంటి నగరంలోకి ప్రవేశిస్తున్నాయి. హార్బర్ పేట నుంచి రామారావు పేట వరకు, నగరం నడిబొడ్డున ఉన్న ప్రతి ఇల్లు ఇప్పుడు ప్రమాదపు అంచున ఉంది. కోరమాండల్ పొగగొట్టాల నుంచి వచ్చే విషం గాలి ఎటు వీస్తే అటు వ్యాపిస్తూ పౌరుల ప్రాణాలతో చెలగాట మాడుతోంది.

**'కోరమాండల్' మాయాజాలం.. డిజిటల్ మీటర్ల వెనుక దాగిన నిజమెంత?**కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం, కోరమాండల్ పొగగొట్టాల నుంచి వచ్చే రీడింగ్స్ నిరంతరం ప్రభుత్వ సర్వర్‌కు వెళ్లాలి..

– నిజం : కోరమాండల్ సెన్సార్లు నిజంగా గాలి నాణ్యతను చెబుతున్నాయా? లేదా రీడింగ్స్ తక్కువగా చూపించేలా సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్‌లో మాయాజాలం జరుగుతోందా?

– ప్రశ్న : ప్లాంట్ గేటు బయట ప్రజలకు కనిపించేలా డిజిటల్ డిస్‌ప్లే బోర్డు పెట్టకుండా కోరమాండల్ యాజమాన్యం ప్రజలను ఎందుకు అంధకారంలో ఉంచుతోంది?

**'కోరమాండల్' అరాచకం.. గ్రీన్ బెల్ట్ ఖూనీ.. భద్రత శూన్యం!**

పర్యావరణ అనుమతుల ప్రకారం ఉండాల్సిన 33 శాతం పచ్చదనం ఏది? కొత్త ప్లాంట్ల నిర్మాణం కోసం ఉన్న చెట్లను కూడా కోరమాండల్ తొలగించేస్తుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఒక్క చిన్న గ్యాస్ లీక్ జరిగినా జనాన్ని అప్రమత్తం చేసే 'సేఫ్టీ ప్లాన్' కోరమాండల్ దగ్గర ఉందా? లేక అది కేవలం కాగితాలకే పరిమితమైందా?

**అధికారుల గదిలో 'కోరమాండల్' మంత్రం!**

– ఏపీపీసీబీ... కాలుష్య బోర్డు అధికారులు చివరగా ఎప్పుడు కోరమాండల్ ప్లాంట్ లోపలికి వెళ్లి సెన్సార్లను తనిఖీ చేశారు? ఆ రిపోర్ట్ ఎందుకు దాస్తున్నారు?

– ఏపీఐఐసీ.. గ్రీన్ బెల్ట్ స్థలంలో కోరమాండల్ అక్రమంగా ప్లాంట్లు కడుతున్నా మీ పర్యవేక్షణ ఏమైంది?

– సిఎస్ఆర్ మాయ: కేవలం లక్షల రూపాయల పుస్తకాలు ఇచ్చి.. కోట్లలో లాభాలు పొందుతూ ఇంతని విలువ కట్టలేని ప్రజల ఊపిరిని కొనేయాలని కోరమాండల్ చూస్తోందా?

**ఊపిరి బిగబట్టి బతకాల్సిందేనా?**

డిజిటల్ మీటర్ల వెనుక సాగుతున్న ఈ 'కెమికల్ జూదం'లో బలి అవుతున్నది సామాన్య పౌరుడే. లాభాల లెక్కల్లో మునిగిపోయిన కోరమాండల్ యాజమాన్యం, మామూళ్ల మత్తులో ఉన్న అధికారులు ఇప్పటికైనా వాస్తవాలను బయటపెట్టాలి.గాలి మన ప్రాణాలను తీయకముందే ఈ నిశ్శబ్దంపై మేధావులు, పర్యావరణవేత్తలు దృష్టి పెట్టి నిబంధనలను కఠినంగా అమలుపరిచేలా నిశ్శబ్దాన్ని ఛేధించాలి.

## చిల్డ్రన్ పార్క్‌కు అంబేడ్కర్ పేరు పెట్టాలి : ఎమ్మెల్యే పులపర్తికి వినతి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం అంబేడ్కర్ చౌక్ లో నిర్మిస్తున్న పార్క్ కు డాబిఆర్ అంబేడ్కర్ చిల్డ్రన్ పార్క్‌గా నామకరణం చేయాలని అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)ను కోరారు.మంగళవారం వారికార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కోనా జోసెప్, జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ చౌక్‌ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని, ఈస్థలాన్ని అంబేడ్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థలు,ప్రభుత్వ అధికారులు,వివిధ సామాజికసంస్థలు ప్రజా అవగాహన కార్యక్రమాలు, సామాజిక సంస్కరణ కార్యక్రమాలు రాజ్యాంగ అవగాహన సదస్సులు, స్మారకకార్యక్రమాల నిర్వహణకు విస్తృతంగా వినియోగిస్తున్నార న్నారు. ఇటీవలే అంబేడ్కర్ విగ్రహం ఎదురుగా పార్క్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగిందని,ఆ పార్క్ కు బిఆర్ అంబేడ్కర్ చిల్డ్రన్ పార్క్ గా నామకరణం చేయాలని కోరుతున్నామని అన్నారు. అక్కడే రీడింగ్ రూమ్, లైబ్రరీలను కుడా ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని కోరుతున్నామన్నారు. అనంతరం వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఆధార్ రాజు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ప్రజలకు అందని ప్రభుత్వ సేవలు






**– విధులకు డుమ్మా కొడుతున్న సచివాలయం ఉద్యోగులు**

**– ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం సత్వరమే సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల పనితీరు గిరిజన ప్రాంతంలో అధ్వానంగా మారింది. గ్రామ సచివాలయాల్లో బాధ్యతగా పనిచేయవలసిన ఉద్యోగులు విధులకు గైర్హాజరవుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పోలవరం జిల్లా రంపచోడవరం మండలం బూసిగూడెం పంచాయతీ పరిధిలో ప్రభుత్వ గ్రామ సచివాలయం కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూసిగూడెం, మడిచర్ల, వాడపల్లి పంచాయతీలను కలుపుతూ ఈ సచివాలయం కార్యాలయం ఏర్పాటు చేయబడింది. అయితే సచివాల యం సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, దీనివల్ల ప్రజలకు సకాలంలో ప్రభుత్వ సేవలు అందడం లేదని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులు నేపథ్యంలో చైర్మన్ బొజ్జిరెడ్డి బూసిగూడెం సచివాలయం కార్యాలయాన్ని తనిఖీ చేసారు. గ్రామ సచివాలయం కార్యాలయం పని వేళల్లో సిబ్బంది ఎవరూ విధులకు హాజరు కావడం లేదని గుర్తించారు. ప్రభుత్వ కార్యాలయం పని సమయంలో ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంపై చైర్మన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సచివాలయంలో హాజరు రిజిస్టర్?ను పరిశీలించిన చైర్మన్ సంబంధిత ఉద్యోగులు సెలవు నమోదు చేయకుండా విధులు నుండి గైర్హాజరైనట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సచివాలయ ఉద్యోగులుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో చాలా గ్రామాల్లో ఇదేవిధంగా గ్రామ సచివాలయం ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు కోసం గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాకినాడను 'హరిత నగరంగా' మార్చడమే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

ప్రథమచికిత్సలో ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు.తద్వారావారు పాఠశాల స్థాయి లోనే విద్యార్థులకు అత్యవసర చికిత్సపై సరైన అవగాహన కల్పించగలుగుతారని వివరించారు.

**పాల్గొన్న ముఖ్యులు:**ఈ సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సుగుణ,జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, రెడ్‌క్రాస్‌కార్యదర్శి కె.శివకుమార్, అడిషనల్ వైద్య అధికారి డాక్టర్ ఎస్.చలమయ్య, పి.ఆర్.కాలేజ్ కోఆర్డినేటర్ డాక్టర్ జయదేవ్, ప్రధానోపాధ్యాయులు ఎం.కుర్మారావు, సి.హెచ్.సత్తిబాబు మరియు విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నవరం కొండపై బ్రహ్మకుమారీల సభలకు బ్రేక్

మొదటిపేజి తరువాయి

**'చలోఅన్నవరం' సక్సెస్..**ముందుగా ఈ వ్యవహారంపై ఆలయ ఈఓ స్పందించకపోవడంతో, విశ్వ హైందవ పరిషత్‌బుధవారం'చలో అన్నవరం' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ హెచ్చరికతో ఉన్నతాధికారులు రంగంలోకి దిగితక్షణమే బ్రహ్మకుమారీల కార్యక్రమాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం ప్రతినిధి లక్ష్మణ్ శర్మ, జయ హనుమాన్ సేవా సమితి నుండి సురేంద్ర దత్త, కృష్ణమా చార్యులు,రామకృష్ణ,రామలింగేశ్వరరావు మరియు పెద్ద సంఖ్యలో హిందూ ధర్మ పరిరక్షకులు పాల్గొన్నారు.

## మారంపల్లి సమస్యలు పరిష్కారానికి : 'ఎమ్మెల్యే బొలిశెట్టి '

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** మారంపల్లి గ్రామానికి శాశ్వత రోడ్డు నిర్మిస్తామని, చిరకాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.మారంపల్లి రైల్వే గేటువద్ద రైల్వే పైవంతన, రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణానికి 'గతిశక్తి' పథకం ద్వారా అనుమతి మంజూరైన సందర్భంగా మంగళవారం రైల్వే ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారంపల్లి గ్రామంకి శాశ్వతరోడ్డు, ప్రస్తుతం రైల్వే శాఖ అనుమతితో రైల్వే పైవంతెన, రైల్వే అండర్ పాస్ ల నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వ్యవహారించాలని ఆయన సూచించారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి గ్రామానికి శాశ్వత రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, తహసిల్దార్, ఎంపిడిఓ ప్రభుత్వ అధికారులతో పాటు అడపా ప్రసాద్, వాడపల్లి సుబ్బరాజు,తోట సూర్యనారాయణ, మిద్దె కనకారావు, గణేషు, మద్దిపాటి ధర్మేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలతో ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని బర్రింకలపాడు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు సుమారు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మాణం కాబోతున్న ప్రహరీ గోడ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఇటీవల జీలుగుమిల్లి నుండి పట్టిసీమ వరకు జాతీయ రహదారి నిర్మిస్తున్నాడంతో పాఠశాలకు ఉన్న ప్రహరీ గోడను తొలగించారు. మళ్ళీ పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని 50 లక్షలు నిధులను మంజూరు చేసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తే నాణ్యమైన విద్యను పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,టిడిపి అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు కుంజా రమేష్,నాలి శ్రీను, పద్దంవెంకటకృష్ణ, గూడ పాటి అరుణ్,కోలా మధు,బండారు అనిల్,కొప్పుల శ్రీకాంత్, కరిపోతుదావీదు,సాంబ, కోర్స దుర్గారావు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా వారోత్సవాలలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు




కాకినాడ, మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ది. 20-01-2026వ తేదీన మెడికవర్ హాస్పిటల్స్ మరియు రోడ్డు రవాణా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'వాక్‌థాన్'లో పాల్గొన్నారు.అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.
ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా॥ నల్లమిల్లి సుగుణరెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన చట్టరీత్యానేరం, వాహనదారులు నిర్లక్ష్యధోరణి ఎంతోమంది ప్రాణాలను హరిస్తుందని లైసెన్స్ ఉన్న వారినే వాహనాలు నడిపేవిధంగా చర్యలు తీసుకుంటున్న రోడ్డు రవాణా సంస్థని అభినందించారు. వాహనదారులకు విధివిధానాలను అవగాహన కల్పించేలా చేస్తున్న ఈ కార్యక్రమంలో తమ కళాశాల భాగస్వామ్యం కావటం హర్షణీయం అన్నారు. ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు స్పందిస్తూ, మీ భద్రత మరియు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలపై అవగాహన అవసరమని అన్నారు. రహదారి భద్రతా వారోత్సవాల పేరుతో ప్రతి సంవత్సరం జరిగే ఏడురోజులలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పిస్తారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రహదారి భద్రత అవశ్యకతను తెలుసుకోవాలి. డ్రైవింగ్ పై పూర్తి అవగాహన కలిగినప్పుడు మరియు డ్రైవింగ్ లైసెన్స్ వున్నవారు మాత్రమే రోడ్లపై వాహనాలను నడిపి పోలీసువారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్.పి. జి.బిందుమాధవ్, కె.పద్మశ్రీ, ఆర్.టి.ఎ ఇన్స్‌పెక్టర్ హరనాథ్, మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్స్ మరియు బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ రహదారి భద్రతా వారోత్సవాలలో పాల్గొన్న ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలను అభినందించారు. ఈ 'వాక్‌థాన్' లో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, యమ్.శ్రీ నివాస్, కె.నవ్య, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినులు మరియు మెడికవర్ హాస్పిటల్స్ ప్రోగ్రాం మేనేజర్స్ జి.శివకుమార్, అభిలాష్, ఆర్.టి.ఎ. స్టాఫ్ పాల్గొన్నారు.

# కోనసీమ రన్ పోస్టర్ ఆవిష్కరణ

**– ఫిబ్రవరి 8వ తేదీన రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్క్ నుంచి 3కె రన్, 5కె రన్, 10కె రన్...**
**– విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



రావులపాలెం, మేజర్ న్యూస్ : అందరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే వాకింగ్, రన్నింగ్ వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన చిన్నం తేజారెడ్డి, డా. మణిహంస దంపతుల ఆధ్వర్యంలో రావులపాలెంలో జరగనున్న 3కె, 5కె, 10కె రన్ పోస్టర్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణతో కలిసి మంగళవారం రావులపాలెంలో ఆవిష్కరించారు. అనంతరం రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. 18 సంవత్సరాల లోపు వారు ఒక బ్యాచ్ కింద, 18 సంవత్సరాల కన్నా ఎక్కువ వయస్సు ఉన్నవారు మరో బ్యాచ్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. గత నెలలో తణుకులో ఇటువంటి కార్యక్రమం జరిగిందని, ఇప్పుడు రావులపాలెంలో కోనసీమ రన్ పేరుతో ఈకార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తేజా రెడ్డి,డా.మణిహంస దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. సేంద్రీయ వ్యవసాయం చేస్తూ, ఆ ఉత్పత్తులతో సొంతంగా వండించి తేజారెడ్డి దంపతులు ప్రతిరోజూ 200 మందికి ఉచితంగా భోజనం పెడుతున్నారని అభినందించారు. అనంతరం ఉచిత భోజనం వద్దన కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. రన్ గ్రీన్... బ్రీత్ క్లీన్ నినాదంతో జరగనున్న ఈ కోనసీమ రన్‌లో అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ రన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్. 216ఏ జంక్షన్ వద్ద లూప్ రోడ్డు నిర్మాణ పనులు



**– ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

రావులపాలెం,మేజర్‌న్యూస్ : రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్ వద్ద జాతీయ రహదారి 216ఏకు అటు అమలాపురం ఇటు బొబ్బర్లంక రహదారులను అనుసంధానం చేసే లూప్ రోడ్డు నిర్మాణం నిమిత్తం మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. రూ. 25 లక్షలతో అభివృద్ధి చేయనున్న ఈ లూప్ రోడ్ నిర్మాణం వల్ల కళా వెంకట్రావు సెంటర్ వద్ద వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన అన్నారు. సెంటర్ వద్ద రహదారుల పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. ట్రాఫిక్ జాములు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్యాన్నదాన పథకానికి విరాళాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్యాన్నదాన పథకానికి మంగళవారం ఉండి మండలం మహాదేవపట్నంకు చెందిన పొట్టా సీత రాముడు, జ్యోతి దంపతులు రూ.1,00,116లు; రాజమండ్రికి చెందిన బీమన నారాయణమూర్తి, శకుంతల దంపతులు రూ.30,116లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## వాడపల్లిలో రూ.50 లక్షలతో ముఖద్వారం

**– శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు**



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం ఈ దాత తాడి నాగ మోహనరెడ్డి సహకారంతో సుమారు రూ.50 లక్షలకు పైగా వ్యయంతో నిర్మించనున్న నూతన ముఖద్వారానికి చైర్మన్ ముదునూరు వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్మించబోయే నూతన డార్మెటరీ గదుల స్థలాన్ని, వకుళామాత అన్నదాన భవనం నిర్మాణ పనులను, కోనేరు, రథశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే ఏటి గట్టు రోడ్డు అభివృద్ధి పనులు, త్వరలో చేపట్టనున్న నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.


## పెద్దాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం.: 745/2024-ఇ1 తేదీ : 20.01.2026

**ఇంజనీరింగ్ విభాగం**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు**

పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 3 పనులు, LRS & BPS నిధులతో 2 పనులు, సాధారణ నిధులతో 6 పనులు మొత్తం రూ.72,47,858/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

**డాక్యుమెంట్ లభ్యత (ఆన్‌లైన్) :**
ది.23.01.2026 తేదీ సాయంత్రం 5.00 గం.ల నుండి.

**బిడ్ దాఖలు ముగింపు తేదీ :**
ది. 29.01.2026 తేదీ సాయంత్రం 5.00 గం.ల వరకు.

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in,
Phone No.s : 9849905811, 9849907062

సం./- కె.శ్రీకాంత్ రెడ్డి,
మున్సిపల్ కమిషనర్,
పెద్దాపురం పురపాలక సంఘం

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఆలయాన్ని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే సహించేది లేదు

– వాడపల్లి ఆలయ అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగ్గిరెడ్డి విమర్శలు
– ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారికి వస్తున్న ఆదరణ, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వ్యక్తిగత కారణాలతో దేవాలయ ప్రతిష్ట దిగజారేలా లేనిపోని ఆరోపణలు చేయడం బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన వాడపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఇంగిత జ్ఞానం లేకుండా, ఆలయ ప్రతిష్ఠను పట్టించుకోకుండా వ్యవహరిస్తుంటే బాధేస్తుందన్నారు. అంతలా దిగజారి తాము మాట్లాడలేమన్నారు. మాజీ ఎమ్మెల్యే నోటికి వచ్చినట్లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. తాను నాలుగోసారి ఎమ్మెల్యేగా పనిచేస్తున్నానని, మాజీ శాసనసభ్యుడు మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారని, ఆలయ ప్రతిష్టను దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన ఆరోపణలన్నీ తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయ అభివృద్ధికి చేపట్టిన పనులను వివరించారు. ప్రస్తుతం 54 రూములు నిర్మాణంలో ఉన్నాయన్నారు. నాలుగు డార్మెటీరీల నిర్మాణం చేపట్టామన్నారు. రూ.12 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే మంత్రి ఆనం చేతుల మీదుగా శంకుస్థాపన చేసి వాటి నిర్మాణం మొదలు పెడతామన్నారు. భక్తుల యొక్క సౌకర్యం, యోగక్షేమాలు ముఖ్యమని ఆలోచనతో ముందుకు వెళ్తున్నామన్నారు. పచ్చకామెర్లు వాడికి అంతా పచ్చగా కనపడినట్లుగా అవినీతితో నిండిపోయిన మీకు అందరు అవినీతి పరులుగా కనపడుతున్నారా అని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పూర్తిగా అవినీతిలో నిండిపోయినట్లుగా రాష్ట్రం అంతా తెలుసన్నారు. మీరు దోపిడీదారుడు అయితే అందరూ దోపిడీదారులు అవుతారా? అని ప్రశ్నించారు. హుండీ లెక్కింపునకు వచ్చిన వ్యక్తి 52,000 దొంగతనం చేశారని తెలియగానే అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయించామన్నారు. అతడు 17 రోజులు జైల్లో గడిపాడని తెలిపారు. డూప్లికేట్ టికెట్లు తీసి మోసానికి పాల్పడిన ఉద్యోగిపై వెంటనే చర్య తీసుకున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో ఎవ్వరి మీదనైనా ఒక్క ఎఫ్ఐఆర్ అయినా ఫైల్ చేశారా? అని ప్రశ్నించారు. మీ హయాంలో జరిగిన ఎన్నో తప్పులు జరిగాయని, నలుగురు ఉద్యోగులు తప్పు చేస్తూ దొరికితే, నాలుగు నెలలు మానిపించి తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నారన్నారు. గత వైసిపి హయాంలో చైర్మన్ కుర్చీలో ఎవరు కూర్చుని ఇక్కడ అధారిటీ చేసేవారో అందరికీ తెలుసన్నారు.

మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి నా మీద కోపం ఉంటే వ్యక్తిగతంగా తనపైనే చూపాలని, తనను నేరుగా ఎదుర్కోవాలని, అంతేకానీ వాడపల్లి దేవాలయం అభివృద్ధిని మాత్రం అడ్డుకోకూడదని, వాడపల్లిలో ఎక్కడైనా తప్పు జరిగినట్లు అనిపిస్తే నేరుగా రావాలని ఆఫీసులో కూర్చుని దానిపై ప్రశ్నిస్తే వారు తప్పకుండా సమాధానమిస్తారని, అంతేకానీ వాడపల్లి దేవాలయాన్ని అప్రతిష్ట పాలు చేసేలాగా ప్రవర్తించవద్దని ఎమ్మెల్యే సత్యానందరావు హితవు పలికారు.

ఆత్రేయపురం ఉత్సవానికి జాతీయస్థాయిలో పేరు వస్తే ఆ ఉత్సవం మీద కూడా విమర్శ చేశారన్నారు. ప్రభుత్వం నుంచి ఏ విధమైన నిధులు రాకుండానే, టూరిజం నుంచి నిధులు విడుదల కాకుండానే దోపిడీ ఆరోపణలు చేయటం హాస్యాస్పదంగా లేదా అని ప్రశ్నించారు. స్పాన్సర్ లిస్టును నేరుగా టీవీ స్క్రీన్ మీద, ఆహ్వాన పత్రిక మీద ప్రకటించామన్నారు. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అనే కమిటీ ఏర్పాటయిందని, దానికి ఇన్కమ్ టాక్స్ వెసులుబాటు కూడా అప్లై చేశారని, బ్యాంకు ఎకౌంటు కూడా ఉందని, బ్యాంక్ ఎకౌంట్ ద్వారానే లావాదేవీలు జరుగుతున్నాయని అన్నారు. ఆత్రేయపురం ఉత్సవం కు రిజిస్టర్ కమిటీ ఉందని అంతా క్లీన్‌గా ఉందన్నారు. ఇది ఒక సంవత్సరంతో ముగించేసేది కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందించారని, ఇవన్నీ చూసి ఓర్చుకోలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోనా పేరిట ఆలమూరు షిరిడి సాయి ఆలయం వద్ద కూడా చందాలు వసూలు చేసిన ఘనత గత ప్రభుత్వంలో ఉందని, పంచాయతీల్లో బ్లీచింగ్ పేరు చెప్పి బిల్లులు తీసుకున్న ఘనత ఉందని, కరోనా పేరు చెప్పి ఎంత దోచేశారు ఆ భగవంతునికే తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు తోట రజిని తదితరులు ఉన్నారు.

## కోనసీమ వై.ఎస్.ఆర్. పార్టీ జిల్లా సమావేశం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురంలోని వాసర్ల గార్డెన్స్‌లో అంబేడ్కర్ కోనసీమ జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణ వర్క్ షాప్ సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు దిశానిర్దేశం చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇతర ప్రముఖులు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సి బొమ్మి ఇశ్రాయేల్, కుడుపూడి సూర్యనారాయణ రావు, జడ్ పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు జిన్నూరి బాబీ పాల్గొన్నారు. అలాగే అమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, రామచంద్రాపురం అసెంబ్లీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ హాజరయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు, ఎస్ఈసి మెంబర్ కుడుపూడి బాబు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వర్ణ సచివాలయాల సిబ్బంది సమయ పాలన పాటించాలి

– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:** స్వర్ణ సచివాలయాల సిబ్బంది సమయ పాలన విధిగా పాటించాలని ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ మండలంలోని సచివాలయాలలో పనిచేసే సిబ్బంది ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ సూచించారు. దీనిలో భాగంగా మంగళవారం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ మండల స్వర్ణ గ్రామాధికారి వై.శ్రీహరితో కలసి మండలంలోని ఆర్.బి.కొత్తూరు గ్రామంలోని సచివాలయంను పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బందికి, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డులు తనిఖీ చేసి మాట్లాడుతూ సర్వేల సేకరణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహించకుండా సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో విబి రామ్‌జీ జెఇ సతీష్ కుమార్, ఎపిఓ సుధీర్, పంచాయతీ సెక్రటరీలు ఎ.ఎస్.ఫణికుమార్‌లు పాల్గొన్నారు.

## వైభోగం..లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** శ్రవణ నక్షత్ర కళ్యాణం సందర్భంగా ఆత్రేయపురం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి మాస కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ తేజ రవి కృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించి స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు. స్వామివారికి ఆలయ చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు పర్యవేక్షించారు.

## బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం 'వసుధ ఫౌండేషన్' ఆర్థిక భరోసా

– పోలీస్ అధికారుల చేతుల మీదుగా పంపిణీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సామాజిక సేవలో నిరంతరం ముందుండే వసుధ ఫౌండేషన్ (హైదరాబాద్) మరోసారి తన ఉదారతను చాటుకుంది. ప్రమాదాలు, ప్రాణాంతక వ్యాధులతో ఆర్థికంగా కుంగిపోయిన రెండు కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది. ఎటపాక మండల పరిధిలో కష్టాల్లో ఉన్న ఇద్దరు బాధితులకు ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పోలవరం (రంపచోడవరం) జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి తండాకు చెందిన బాధవత్ నరేష్ ఇటీవల జరిగిన ఘోర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కాలు, చేయి స్పర్శ కోల్పోయి పక్షవాతంలా నిలిచిపోయి మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం గడవడమే భారంగా మారింది. ఈ విషయాన్ని శ్రీనివాస్ రాజు ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా,తక్షణమే స్పందించిన వసుధ ఫౌండేషన్ యాజమాన్యం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. అదేవిధంగా, లక్ష్మీపురం గ్రామానికి చెందిన వల్లాల వెంకన్న గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న వెంకన్న పరిస్థితిని గమనించిన ఫౌండేషన్, ఆయనకు కూడా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ ఆర్థిక సహాయాన్ని ఎటపాక సీఐ యం.కన్నపరాజు, ఎస్ఐ జీ.అప్పలరాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్నవారిని గుర్తించి ఆదుకోవడం అభినందనీయమని, వసుధ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సకాలంలో స్పందించి తమను ఆదుకున్న వసుధ ఫౌండేషన్ ప్రతినిధులకు బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పశు సంరక్షణే ధ్యేయం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పశువులను సంరక్షించడమే ధ్యేయ మని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు తాతయ్య అన్నారు. మండలంలో గుర్రప్పాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాల్లో భాగంగా నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 26 పశువులకు చూడి పరీక్షలు, 115 పశువులకు నట్టల నివారణ మందులు, 350 గొర్రెలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ కాత్రావులపల్లి పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బానోత్ లీల కుటుంబానికి ఆర్థిక భరోసా

**- ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.25 వేలు అందజేత**
**- పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పోలవరం (రంపచోడవరం) ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ బూరుగువాయి తండా గ్రామంలో బానోత్ లీల అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవడం జరిగింది. చాలా ఖర్చుతో కూడిన వైద్యాన్ని అందించడం జరిగింది. ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ పంచాయతీ కమిటీని కోరగా కణితి మధు, ఉండేటి రమేష్ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆమె వెంటనే స్పందించి, ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా వారి కుటుంబానికి 25,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రిలీఫ్ ఫండ్ చెక్కు అందించడం జరిగింది. ఆ బానోత్ లీల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం పంచాయతీ కమిటీ మా కుటుంబాన్ని ఆధైర్య పడవద్దు అని మాకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది అని, అండగా నిలబడి మంగళవారం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మా కుటుంబానికి హార్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 25,000 రూపాయలు సహాయం అందించినందుకు ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్‌కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి మా కుటుంబం ఎల్లప్పుడు రుణపడి ఉంటామని, వారికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉండేటి రమేష్, కణితి మధు, ఉండేటి వెంకన్న, బోడా సీత, తేజావత్ బిక్షం, బానోత్ మురళి చంటి, బోడ లింగయ్య, బాదావత్ స్వామి, గుగులోత్ శీను తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు వైద్య శిబిరం



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులకు లైఫ్ వెల్నెస్ వారిచే అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. వెల్నెస్ సభ్యులు దేవి, ప్రసన్న మాట్లాడుతూ ఏభై ఏళ్ళు నిండకుండానే రక్తపోటు, మధుమేహం, కాళ్ళు, కీళ్ళ నొప్పులు, ఊబకాయం, అలసట, ఆయాసం వంటి అనారోగ్య రుగ్మతలతో రోజూ పది, పది హేను మందుబిళ్ళలు మింగవలసి వస్తుంది, తాత్కాలికంగా స్వస్థత చేకూరినా సైడ్ ఎఫెక్ట్స్‌తో మరిన్ని వ్యాదులు ఆవహిస్తుండడం గమనార్హం, ఇటువంటి పరిస్థితుల్లో ఎలాంటి మందులు లేకుండా, రోజూ ఉదయం ఓ గంట సమయం కేటాయిస్తే శాంతారాం ఆసుపత్రి ఎదురు వీధిలో గల మా ఆరోగ్య కేంద్రానికి విచ్చేస్తే కేవలం రెండు, మూడు నెలల్లో పై వ్యాదులన్నీ తరిమి కొట్టవచ్చని, ఇందుకు సంబందించి ఒక్క రూపాయి కూడా చెల్లించ వలసిన అవసరం లేదని, అవసరమైనవారికి కొన్ని ఔషదాలు నామమాత్రపు ధరకే మావద్ద లభిస్తాయని తెలియజేశారు, ధర్మరాజు మాట్లాడుతూ జల, వాయు, ఆహారపదార్ధాల కాలుష్యం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, బయటి తిండి, పని ఒత్తిడి, యాంత్రిక జీవనం, సరైన వ్యాయామం లేక యవ్వనం లోనే వృద్ధాప్యం ఆవహిస్తుంది, కావున మనకు అందుబాటులో ఉన్న ఏమాత్రం ఖర్చులేని వెల్నెస్ సేవలు ఉపయోగించుకుని మీరంతా సంపూర్ణ ఆరోగ్యం తో జీవించాలని సూచించారు, ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ మాట్లాడుతూ వంశపారంపర్యంగా వచ్చే ఊబకాయం, మదుమేహం వంటి సమస్యలను వెల్నెస్ సూచనలన ఆచరిస్తే అవన్నీ మటుమాయం కాగలవని వివరించారు, కోశాధికారి ఉర్రింకల సత్యనారాయణ, బండారు రవీంద్ర, వెంపరాల వెంకటేశ్వర్లు, కురుముద్దాలి రామారావు, నల్లి విజయ మోహన్, బుగ్గా సుబ్రహ్మణ్యం, యర్రగుంట్ల సూర్యనారాయణ, శ్రీరంగం వెంకటేశ్వర్లు, పినిశెట్టి సత్యనారాయణ, సమర్తకుర్తి రాంబాబు, కొండా సూర్యనారాయణ, సమర్తకుర్తి సుబ్బారావు, సూర్యారావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేదలకు అన్నదానం

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ పేదలకు అన్నదానం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారన్నారు. డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, అడబాల



వీరబాబు, సత్తి సోమరాజు, డ్రిల్ మాస్టారు, రామకుర్తి శ్రీమన్నారాయణ, వీరవల్లి పోసిబాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ పరిధిలోనికి ముత్యాలమ్మ అమ్మవారు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట కాకినాడ రోడ్డు ప్రక్కన గల మహిమాన్విత అయిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయమును మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఉత్తర్వులు ప్రకారము సింగల్ ట్రస్ట్‌గా నియామకం కాబడింది. సామర్లకోట గ్రూపు దేవాలయంల కార్యనిర్వాహణాధికారి బివిఆర్ చౌదరిని తనిఖీదారు, వడ్డీ ఫణీంద్ర కుమార్ వారిచే ప్రమాణస్వీకారం చేయించినారు.

సదరు దేవాలయమును దేవాదాయ శాఖ పరిధిలోనికి తీసుకుని రావడమైనది అని ఇందుమూలముగా తెలియచేశారు.

# ఈ నెల 25న చిన రామాలయం వద్ద ఏకాహాం

**- 12వ వార్షికోత్సవం**
**పురస్కరించుకుని పచ్చిపాల**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో వేంచేసియున్న చిన రామాల యం (శెట్టిబలిజ రామాల యం) వద్ద ఈ నెల 25వ తేదీన మాఘశుద్ధసప్తమి పురస్కరించుకుని ఆదివారం ఉదయం 6గంటల నుండి పుణ్యు దంపతుల పూజ కార్యక్రమాలతో ప్రారంభమై, 6గంటల నుండి మరుసటి రోజు ఉదయం6 గంటల వరకు దేదీప్యమానంగా ఏకాహాం కార్యక్రమం జరుగును. శెట్టిబలిజ సంఘ సభ్యులు, గ్రామప్రజల ధన సహాయ సహకారాలతో, గ్రామ పురోహితులు గోవిందస్థుల శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఏకాహాం కార్యక్రమం నిర్వహించబడుతుందని, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు. ఈ ఏకాహం కార్యక్రమానికి ఉమ్మడి



తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం పాలకమండలి సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొందురని ప్రసాదరావు తెలిపారు. ఈ ఏకాహాం కార్యక్రమంలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, శ్రీ ఓంశక్తి మహిళా భజనసమాజం, శ్రీ కేదారేశ్వర మహిళా భజన సమాజం గుడివాడ కనపర్తి పెద్ద కాపు వారి బృందం, శ్రీషిరిడిసాయి మహిళా భజన సమాజం, శ్రీ సీతారామ బాల భక్త భజన సమాజం సిరివాడ వినకొండ విష్ణు చక్రం వారి బృందం, తూర్పు పాకాల శ్రీ విఘ్నేశ్వర సీతారామ బాల భక్త భజన సమాజం ఎలిశెట్టి కామరాజు, రాసంశెట్టి వెంకన్న వారి బృందం, హార్మోనియం వాయిద్య కళాకారులు మడుగుల శ్రీనివాసరావు గోరింట, కుంచె అచ్చారావు కట్టమూరు, డోలక్క కళాకారులు పోతిరెడ్డి బుజ్జి గోరింట, కుంచె రాజు కట్టమూరు, పలు భజన సమాజాలు పాల్గొననున్నాయని ప్రసాదరావు తెలిపారు. ఈ ఏకాహం కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొనాల్సిందిగా ప్రసాదరావు కోరారు.

# సార్లంక అగ్ని ప్రమాద బాధితులకు గిరిజన సంఘం ఆర్థిక సహాయం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** సార్లలంక గ్రామంలో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో సుమారు 50ఇల్లు అగ్నికి ఆహుతై కట్టుబట్టలతో గిరిజనలు రోడ్డున పడిన నేపథ్యంలో గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు పాండవుల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని అండగా ఉంటామని తెలిపారు. ఆ అగ్ని ప్రమాదం బాధిత గిరిజనులకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చికిలింత పంచాయితీ గ్రామాల్లో ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించి గిరిజనులకు కొంత ఆర్థిక సహాయం, బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు, బట్టలు అందజేశారు. మరి అంత సాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పొత్తూరి రాంబాబు పాండవుల దుర్గా,ఎం శ్రీలక్ష్మి,కె రాజమణి, కె సత్తిబాబు, పి రాంబాబు, సిద్దా లోవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆశీస్సులు పిఠాపురం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

– జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులు పిఠాపురం ప్రజల పైన, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన ఎల్లప్పుడూ ఉండాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) తెలిపారు.

మంగళవారం పిఠాపురం పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో తుమ్మల బాబు పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలతో వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వాసవి మాత హోమం, అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పేరు మీద శ్రీ గోత్ర నామాలతో ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించి వేద పండితులతో ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ...

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం ప్రభుత్వ లాంఛనంగా చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం పట్టణం కోటగుమ్మంలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు.

అనంతరం ఆర్యవైశ్య మహిళలకు పసుపు కుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దంగేటి సత్తిపండు, ట్రెజరర్ తాతాజీ, ఐ వి ఎఫ్ అధ్యక్షులు కేతవరపు కృష్ణ, ఎంవిఎస్ రమేష్, పిఠాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్,రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సూరిసెట్టి జయకృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, పిఠాపురం జనసేన నాయకులు బొజ్జ లోవరాజు, మార్నీడి రంగబాబు, వెన్న నాగేశ్వరరావు, వెన్న జగదీష్, కదారి తమ్మయ్య నాయుడు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వివాహాలకు దరఖాస్తులు...



**అడ్డతీగల,మేజర్న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీలోని ఆదివాసి ప్రాంతంలో ఆర్థిక ఇబ్బందులతో వివాహం చేసుకోలేక ఇబ్బంది పడేవారు సాంప్రదాయబద్ధంగా సమస్తము సమకూర్చి ఉచిత సామూహిక వివాహాలు చేసేందుకు అడ్డతీగలలోని పవనగిరి కేంద్రంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ మరియు వికాసం తరంగిణి సంస్థల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ పవనగిరి వ్యవస్థాపక గురువు తణుకు వెంకటరామయ్య పేర్కొన్నారు. మొత్తం ఏజెన్సీవ్యాప్తంగా 216 వివాహాలు చేయడమే లక్ష్యంగా దైవ స్వరూపులు త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో వారి చేతుల మీదుగా తాళిబొట్లు అక్షింతలు ఆశీర్వచనాలు అందించ దం జరుగుతుందన్నారు. ఈనెల 30వ తేదీలోగా స్థానిక పవన్ గిరి క్షేత్రంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న జంటల తో పాటు కొత్తగా పెళ్లి నిర్ణయం తీసుకున్న జంటలు కూడా దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలనీ పేర్కొన్నారు. 30వ తేదీ అనంతరం వివాహాలు ఎప్పుడు నిర్వహిస్తారో తేదీ ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# చింతూరు హాస్పిటల్ 100 పడకలు చేస్తూ జీవో విడుదల

– ఎమ్మెల్యే శిరీషకు కృతజ్ఞతలు తెలిపిన బాచినేని శ్రీకాంత్





**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ చొరవతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్, బీజేపీ పెద్దలు అందరి సహకారంతో, పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు సిహెచ్సి 50 పడకల హాస్పిటల్ను 100 పడకల హాస్పిటల్గా అప్గ్రేడ్ చేస్తూ జీవో విడుదల చేయడం జరిగింది. దాంతో చింతూరు డివిజన్ ప్రజల అందరికీ మంచి జరిగేలా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే మిరియాల శిరీషకి, చింతూరు డివిజన్ ప్రజల అందరి తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామనీ, ఏజెన్సీ ప్రజలు చిరకాలం ఈ నిర్ణయాన్ని గుర్తుపెట్టుకుంటారాని, కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని టీడీపీ ఇంచార్జి బాచినేని శ్రీకాంత్ అన్నారు.

# హైవే జంక్షన్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రోడ్ సేఫ్టీ వీక్ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో... హైవే మొబైల్ సిబ్బందితో కలిసి ఎన్ హెచ్ -216 హైవే జంక్షన్లకు వెళ్లే అప్రోచ్ రోడ్లలో విజిబుల్ పోలీసింగ్ మరియు వాహనాలు వేగమును తగ్గించుటకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ప్రధానంగా వై-జంక్షన్, రాపర్తి రోడ్, భోగాపురం మరియు తాటిపర్తి రోడ్ల వద్ద తనిఖీలు చేపట్టి, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించామని, ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల భద్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

# శ్రీ వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ ఆర్యవైశ్యలతో కలిసి... పిఠాపురం పట్టణం కోటగుమ్మం సెంటర్లో గల కళ్యాణ మండపంలో గల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు, పండ్లు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చరిత్ర ప్రకారం ఆమె పెనుగొండలో కుసుమ శ్రేష్టి అనే రాజు పాలనలో జన్మించారని, ఆర్యవైశ్యుల ఇలవేల్పుగా పూజలందుకుంటూ చివరికి పరమేశ్వరి రూపంలో అగ్నిలో ప్రవేశించి భగవంతునిలో ఐక్యమయ్యారన్నారు. ఆమె ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకుంటారని, ముఖ్యంగా వైశ్యులు ఆమెను పార్వతి లేదా లక్ష్మి అవతారంగా భావిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బొజ్జా సతీష్, సోము సత్యనారాయణ, కోరుప్రోలు శ్రీను, పిల్లి చిన్న, సురవరపు సుబ్బరావు, మొల్లి మరిడి రాజు, రాయుడు శ్రీను, మూర్తి, ఒరుగంటి రమేష్, సుతాటి ప్రకాష్, వరద సత్తిబాబు, గొర్లి సత్తిబాబు, పెదపాటి బాల తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** మంగళవారం ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగల లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆసుపత్రికి వచ్చిన రోగులు వారి బంధువులకు కౌన్సిలర్ వాసు ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వాసు మాట్లాడుతూ ఏజెన్సీ వ్యాప్తంగా వాతావరణ ప్రభావం వల్ల దగ్గు జలుబు టైఫాయిడ్ డెంగ్యూ వంటి రోగాలు అధికంగా ఉన్నాయని అందువల్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు విధిగా మాస్కు ధరించాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మద్యపానం ధూమపానం మరియు డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. వారంలో ప్రతి మంగళవారం స్థానిక ఆసుపత్రి వద్ద ఉచిత కంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ డాక్టర్ ఏసు పాదం తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణం దినోత్సవం

– పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :**ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేటలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేశారు. స్త్రీల ఆత్మ గౌరవానికి వాసవీ అమ్మవారు ప్రతీకగా నిలిచారని, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు కొత్తపేట నియోజకవర్గ ప్రజలందరి మీద ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,బిజెపి నాయకులు పాలూరి సత్యానందం, మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్,కంఠంశెట్టి శ్రీనివాసరావు,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త సుబ్బు,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట్ల ప్రభాకర్ విశ్వేశ్వరరావు, మెడికల్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ పి కృష్ణారావు, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు శ్రీఘాకోళ్ళపు బాబి,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు యెందూరి పవన్ కుమార్,అత్యం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో విగ్రహాల సెగ కొండయ్యపాలెంలో ఉద్రిక్తత





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కాకినాడలో విగ్రహాల ఏర్పాటు వ్యవహారం మరోసారి రాజకీయ, సామాజిక చిచ్చుకు దారి తీసింది. నగరంలోని అత్యంత కీలకమైన కొండయ్యపాలెం జాతీయ జెండా సెంటర్‌లో విగ్రహ ఏర్పాటుపై స్థానిక రంగా అభిమానులు మరియు రోటరీ క్లబ్ ప్రతినిధుల మధ్య తలెత్తిన వివాదం మంగళవారం ఉద్రిక్తతకు దారితీసింది. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు జోక్యం చేసుకోవడంతో ప్రస్తుతానికి పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, అంతర్లీనంగా వివాదం కొనసాగుతూనే ఉంది.

**వివాదం నేపథ్యం ఏమిటి?**

కొండయ్యపాలెం సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'హెల్పింగ్ హాండ్స్' విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు మొదలయ్యాయి. మంగళవారం ఉదయం ఈ విగ్రహం కోసం సిమెంట్ దిమ్మె నిర్మిస్తుండగా, స్థానిక రాధా రంగా మిత్రమండలి సభ్యులు పనులను అడ్డుకున్నారు. ఆ స్థలం చారిత్రక ప్రాధాన్యత ఉన్నదని, అక్కడ ఇతర విగ్రహాల ఏర్పాటు తమ మనోభావాలను దెబ్బతీస్తుందని వారు ఆరోపించారు.

**రోడ్డుపై నిరసన – స్తంభించిన ట్రాఫిక్**

విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకంగా వంగవీటి రంగా అభిమానులు రోడ్డుపై బైఠాయించి భారీ నిరసన చేపట్టారు. "రోటరీ విగ్రహం మాకొద్దు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. సుమారు గంటకు పైగా రాకపోకలు స్తంభించడంతో టూ టౌన్ సీఐ మజ్జి అప్పలనాయుడు తన బృందంతో రంగంలోకి దిగి ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

**కలెక్టరేట్ మెట్లు ఎక్కిన వివాదం..** పోలీసుల సూచన మేరకు జనసేన నాయకులు సలాది శ్రీనివాస్ బాబు, నల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఇన్చార్జ్ కలెక్టర్‌ను కలిసింది.

– నాయకుల వాదన: "స్థానికుల మనోభావాలకు విరుద్ధంగా, రహస్యంగా విగ్రహాలు ప్రతిష్ఠించడం సరికాదు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి" అని సలాది శ్రీనివాస్ బాబు డిమాండ్ చేశారు.

– కలెక్టర్ నిర్ణయం: ఇరు వర్గాల వాదనలు విన్న ఇన్చార్జ్ కలెక్టర్, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకునేందుకు ఒక రోజు సమయం కోరారు. అప్పటి వరకు ఎవరూ వివాదాస్పద స్థలం వద్దకు వెళ్లకూడదని స్పష్టం చేయడంతో ఆందోళనకారులు శాంతించారు.

**ముగింపు...**

కాకినాడలో విగ్రహాల చుట్టూ రాజకీయాలు తిరగడం ఇదే మొదటిసారి కాదు. అయితే, ఇప్పుడు అధికార యంత్రాంగం తీసుకునే నిర్ణయంపైనే స్థానికుల స్పందన ఆధారపడి ఉంది. బుధవారం సాయంత్రం లోపు కలెక్టర్ నుంచి వచ్చే తుది నిర్ణయం కోసం అటు రోటరీ క్లబ్, ఇటు రంగా మిత్రమండలి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



## ఐటీడీఏ పరిపాలనాధికారిగా రాజు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఐటీడీఏ నూతన పరిపాలన అధికారిగా యర్రంశెట్టి రాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ నూతన పరిపాలన అధికారి రాజు మాట్లాడుతూ 2025 జూలై రెండో తేదీన రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయములో డిప్యూటీ ఎంపీడీవో గా జాయిన్ అవ్వడం జరిగిందని తెలిపారు. ఆరు మాసాల తర్వాత పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశాలు మేరకు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో పరిపాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో వివిధ రకాల సమస్యలు పరిష్కారానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు ప్రకారం పనిచేయడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ కార్యాలయం పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఐటీడీఏ ద్వారా అమలు చేయుచున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసే విధంగా అందరి సహకారంతో పనిచేయడం జరుగుతుందన్నారు. నూతన ఐటీడీఏ పరిపాలన అధికారిగా జాయిన్ అయిన రాజును ఐటీడీఏ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## పెరవలి మండల సమాఖ్యలో ఈ నారి మరియు సిఆర్పిలకు శిక్షణ

**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల సమైక్య కార్యాలయంలో జనవరి 20వ తేదీ మంగళవారం ఈ నారీ మరియు సి.ఆర్.పి.లకు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఎం ఎం సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో భాగంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయి అన్నారు. పెరుగుతున్న కార్యక్రమాలు అన్ని సక్రమముగా సకాలంలో విజయవంతంగా అమలు కావాలంటే సమాఖ్యలు బలంగా పనిచేయాలి అన్నారు. కాబట్టి సమాఖ్యలు సోషల్ కాపిటల్‌ను పెంచుకోని, వారికి కావలసిన శిక్షణలు ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవడం ద్వారా మెరుగైన పలితాలు వస్తాయని, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్క పేద మహిళ అవసరాలను గుర్తించి వారికి కావలసిన చేయూత అందించడానికి, గ్రామ సంఘం స్థాయిలో ప్రతి 10 సంఘాలకు 1 ఈ నారీని 25 సంఘాలు పైబడిన గ్రామ సంఘాలలో ఇద్దరు సి.ఆర్.పి. లను గ్రామ సంఘం స్థాయిలో గుర్తించి వారికి ఒక రోజు శిక్షణ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. దానిలో భాగంగా ఈ రోజు ఖండవల్లి క్లస్టర్ లో గల 34 మంది ఈ నారీ మరియు 20 మంది సి.ఆర్.పి. లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ డిపిఎం యం.సంపత్ కుమార్ ఈ నారీ మరియు సి.ఆర్.పి. విధి విధానాలు గురించి మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టుతున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య



సెక్రెటరీ అనుకూల శివకాశి గంగారత్నం, కోశాధికారి ఊబా రామలక్ష్మి ఎ.పి.యం. బి రామకృష్ణ, సి.సి.లు శ్రీనివాస్, చాందినీ, వరప్రసాద్, ఖండవల్లి క్లస్టర్ లో గల వివోఏ లు మరియు వ నారీలు మరియు సి.ఆర్.పి లు హాజరు కావడం జరిగింది. మండలం మొత్తం మీద గ్రామ సంఘాల వారిగా అక్కడ ఉన్న సంఘాలను బట్టి మొత్తం 170 మంది వ నారీ లు మరియు 100 మంది సి.ఆర్.పి. లను గుర్తించి, బ్యాచ్‌ల వారిగా 20 వ తేదీ నుండి 24 వ తేది వరకు పెరవలి మండల సమైక్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమము జరుగుతుందని ఏపిఎం బి రామకృష్ణ తెలియజేశారు.

## తుమ్మగూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది



**చాట్రాయి, మేజర్ న్యూస్,** మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా అధిక విస్తీర్ణంలో వేసిన మొక్కజొన్న పంట దిగుబడికి చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించినట్లు తెలిపారు. అలాగే నానో యూరియా, నానో డిఏపి ఉపయోగాలను, నీటి యాజమాన్య పద్ధతులను గురించి అవగాహన కల్పించారు. కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగు, గులాబీ రంగు పురుగు నియంత్రణ గురించి, ఆకు ఎండు తెగులు, తుప్పు తెగులు, కుళ్ళు తెగులు ఆశించిన పంటలను ఎలా గుర్తించాలో రైతులకు తెలిపారు. రైతులు కచ్చితంగా ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వాసవి మాత నామస్మరణతో మార్మోగిన ఆలయం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి 4654వ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలు పలరసాలు సుగంధ ద్రవ్యాలతో 108 వెండి కలశాలతో పేరూరి కాశియ్య కుమారుడు వెంకట సత్యనారాయణ వెంకట మాధవి చేత అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ దంపతులు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్, ఆలయ కార్యదర్శి ఆలపాటి కృష్ణ కుమార్ దంపతులు కార్యదర్శి శ్రీధర్ గుప్తా కోశాధికారి పులవర్తి ప్రశాంత్ జోన్ చైర్మన్ పులవర్తి అనిల్ కుమార్ ఆర్యవైశ్య సంఘ పెద్దలు వాసవి క్లబ్ డైరెక్టర్స్ మెంబర్స్ ఫుడ్ కమిటీ మెంబర్స్ ఆర్యవైశ్య మహిళలు వాసవి వనిత క్లబ్ ప్రపంచ ఆర్యవైశ్య మహిళా సంఘం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో పులిహార కేసరి ప్రసాదం పంచిపెట్టడం జరిగింది. వచ్చిన మహిళలందరికీ ఆర్యవైశ్య సంఘం పెద్దలు జాకెట్టు ముక్క పసుపు కుంకు పంచిపెట్టడం జరిగింది.

## ఎన్ఆర్‌జిఎస్ పేరు రద్దుకు నిరసన



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు రద్దుకు నిరసనగా సిపిఎం. ఆధ్వర్యంలో మండలంలోని పొలసానిపల్లి గ్రామంలో మంగళవారం ఇంటింటికి కరపత్రాల పంపిణీ, గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు ప్రసంగించారు. పాత చట్టం వల్ల కలిగే ప్రయోజనాలు, పేరు మార్చి నూతనంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ చట్టం వల్ల. కలిగే ఇబ్బందులు గురించి వివరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ఆర్గనైజర్ కట్టా భాస్కర రావు పాల్గొన్నారు.